నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
25 మే
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# యువతా.. తస్మాత్ జాగ్రత్త





**పెళ్లికాని పిల్లలే టార్గెట్‌గా చేసుకుంటున్న మధ్య వయసు మహిళలు**
**యువత జీవితాలతో ఆటలాడుతున్న కొందరు మహిళలు**

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

యుక్త వయసు ఉన్న పెళ్లికాని యువకులను ట్రాప్ చేసి కొందరు మహిళలు కొంతకాలం సహజీవనం చేయటం అనంతరం వారిని బెదిరించి, కేసులు పెడతామంటూ బెదిరిస్తూ, సెటిల్మెంటల్ చేసుకున్న సంఘటనలు ప్రస్తుత పరిస్థితుల్లో నెలకొన్నాయి. గ్రామాలు మొదలుకొని పట్టణాల వరకు ,కొందరు మహిళలు పెళ్లికాని 21 సంవత్సరం నుండి 30 సంవత్సరాలలోపు కుర్రకారును ఫేస్‌బుక్ ద్వారా, ఫోన్ నెంబర్ల చాటింగ్ ద్వారా దగ్గరవడం, వారితో సాన్నిహిత్యం పెంచుకొని ,కొంతకాలం గడిపిన అనంతరం ఏదో ఒక బలహీనతను పట్టుకొని బెదిరించి కొంత నగదును డిమాండ్ చేసి **మిగతా 3వ పేజీలో**

## పార్లమెంటు ఓట్ల లెక్కింపుకు ప్రతి నియోజవర్గానికి
# 14 టేబుల్స్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి**
**కౌంటింగ్‌కు అభ్యర్థులు సహకరించాలి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపుకు ఆచార్య నాగార్జున యూనివర్శిటీలోని వివిధ బ్లాక్ లలో కౌంటింగ్ హాల్స్ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మరియు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపుపై పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీలో వున్న అభ్యర్థులు , వారి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా **మిగతా 3వ పేజీలో**





## దాచేపల్లి లోని సీడ్స్ షాపులపై
# విజిలెన్స్ అధికారుల దాడులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పల్నాడు జిల్లా, దాచేపల్లిలోని సీడ్స్ షాపులలో వ్యవసాయ శాఖ అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయిస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. ఈ మేరకు గుంటూరు విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులకు వచ్చిన సమాచారంతో శుక్రవారం షాపులపై దాడులు నిర్వహించారు, రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇనస్పెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు , గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు అధికారులు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పి కె. ఈశ్వర రావు పర్యవేక్షణలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు స్థానిక వ్యవసాయ శాఖ అధికారితో కలసి పల్నాడు జిల్లా, దాచేపల్లిలోని సీడ్స్ షాపులలో తనిఖీలు చేశారు.. రెండు షాపులలో కొన్ని లోపాలు గుర్తించారు. సాక్షి గణపతి పెస్టిసైడ్స్ షాపులో "సోర్సు సర్టిఫికేట్" లేకుండా ప్రత్తి విత్తనాలు అమ్మకాలు కొనసాగించడం సీడ్స్ కంట్రోల్ ఆర్డర్, 1983 ప్రకారం నేరం . ఈ షాపులో 240 ప్యాకెట్ల రూ.2,07,360/- విలువ గల ప్రత్తి విత్తనాలను గుర్తించి అమ్మకాలను నిలిపివేశారు. "వరసిద్ధి వినాయక పెస్టిసైడ్స్" షాపులో "ప్రిన్సిపల్ సర్టిఫికేట్" **మిగతా 3వ పేజీలో**

## ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేందుకు
# సహకరించాలి

**సిబ్బందిని కోరిన గుంటూరు పశ్చిమ రిటర్నింగ్ అధికారి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా, సకాలంలో జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని, కౌంటింగ్ జరిగే జూన్ 4 న ఉదయం 6.30 గంటలకు అభ్యర్థులు స్ట్రాంగ్ రూమ్ వద్దకు రావాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె. రాజ్యలక్ష్మి కోరారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జూన్ 4 న జరిగనున్న ఓట్ల లెక్కింపు పై గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్ధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ %�డ% ఆర్ఓ మాట్లాడుతూ, జూన్ 4న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు సజావుగా జరగడానికి అభ్యర్థులు, ఏజెంట్లు **మిగతా 3వ పేజీలో**



# తినాలా..చావాలా.!!

- ఏం తినలేం.. ఏం కొనలేం
- మండుతున్న ధరలు
- ఏ వస్తువును తాకిన ధరల సెగ




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మన ఏం కొనేటట్టు లేదు..ఏ తినేటట్టు లేదు ధరలిట్ట మండుతన్నయ్ నాగులో నాగన్న.. నాలుగు దశాబ్దాల కిందటి ఒక సినిమాలోని పాట ప్రధాని నరేంద్రమోడి పాలనలో నేటి నిత్యావసర సరుకుల మార్కెట్‌కు అతికినట్టు సరిపోయింది. మార్కెట్‌లో వంట నూనెలు, మటన్ గుడ్లు ఒకటేమిటేమిటి ఏ వస్తువును ముట్టుకున్నా ధరలుసెగలుకక్కుతున్నాయి. నిరుపేద మద్య తరగతి కుటుంబాలు నిత్యావసర సరుకులు కొనలేక అర్థాకలితో అలమటించాల్సిన పరిస్థితులు పుట్టుకొస్తున్నాయి. మార్కెట్‌లో మండిపోతున్న ధరల కారణంగా పాలు, పప్పు, గుడ్లు, మాంసం వంటి పౌష్టికాహారాన్ని అందించే సరుకులు కొనలేక నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు పోషకాహార లోపాలతో బక్కచిక్కిపోతున్నట్టు జాతీయ ఆరోగ్య సంస్థ సర్వే లు వెల్లడిస్తున్నాయి. ఒక వైపు చైనా జనాభాను దాటేశామని, ప్రపంచంలో భారత్ అతిపెద్ద జనాభా ఉన్నదేశంగా అవతరించిందని చంకలు గుద్దుకుంటున్న మోడీ మరోవైపు మాల్ దేశంలో బారిన పడుతున్న 65శాతం జనాభా గురించి పట్టించుకోవటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రంలో ప్రధాని పగ్గాలు చేపట్టేనాటికి, ఇప్పటికి సరుకుల ధరలు చూస్తే 50 నుంచి75శాతానికి పెరిగిపోయాయి. కొన్ని రకాల ధర లు వంద శాతం పెరిగాయి. మరికొన్ని వందశాతం దాటేశాయి. చాయ్ వాలా ప్రధాని అయితే సామాన్యుల కష్టాలు తొలగి పోతాయన్న భారతీయ జనతాపార్టీ పెద్దలు ఎన్నికల సభల్లో ప్రజలకు కల్పించిన భ్రమలు క్రమేపి తొలగిపోతున్నాయి. నింగిలోకి రాకెట్‌లో దూసుకుపోతున్న నిత్యవసర సరుకుల ధరల పెరుగుదల ప్రధాని మోడి అచ్ఛేదిన్ ప్రకటనల డొల్లతనాన్ని బయటపెడుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలకు నిత్యావసరంగా ఉన్న వంటగ్యాస్ 2014లోరూ.399ఉండగా నేడు ఇది రూ.1050కు పెరిగిపోయింది. పెట్రోల్ ,డీజిల్ ధరల పెరుగులమంటపుట్టిస్తున్నాయి.2014లో రూ.27ఉన్న కిలో బియ్యం నేడు రూ.52పైగానే ఉంది. వంటనూనెలురూ.83నుంచి రూ.120కి చేరాయి. గోధుమ పిండి కిలో రూ.22నుంచి రూ.60కు పెరిగిపోయింది. చక్కెర కిలో రూ.24నుంచి రూ.55కు చేరింది. చింతపండు రూ.40నుంచి రూ120కి చేరింది. శనగపప్పు రూ.24నుంచి రూ.69కి, మినపప్పు రూ.32నుంచి సెంచరీ దాటేసింది. కందిపప్పు రూ.50నుంచి రూ.180కి ఎగబాకింది. బెల్లం అల్లంగా మారింది. నాణ్యతను బట్టి కిలో రూ.60పైగానే పలుకుతోంది. టీ పొడి ధరలు చుక్కలు తాకుతున్నాయి. ప్రకటనలతో ఊరించే పలు టీ బ్రాండ్ల టీపోడి అరకిలో ప్యాకెట్ధరరూ.280నుంచి రూ. 380వరకూ విక్రయిస్తున్నారు. 2014లో లీటరు పాలధర రూ.38నుంచి నేడు రూ.7కి చేరుకుంది. పసిపిల్లలకుపౌష్టికాహారంగా ఉపయోడపడుతున్న పాలు ,పెరుగుతదితరపాల ఉత్పత్తుల ధరలు నిరుపేదలకుఅందనంతగా పెరుగుతున్నాయి. పెరుగు మాట ఎలా ఉన్నా ఈ వర్గాల ప్రజలు మజ్జిగ సైతం గ్లాసుల నుంచి చెంచాలతో వేసుకునే పరిస్థితులు ఉన్నట్టు చెబుతున్నారు.ఉడుకుతున్న మాంసం ధరలు ప్రోటీన్లతో దేహధారుఢ్యతను పెంపొందించి శరీరానికి శక్తినిచ్చే మాంసం వినియోగం నిరుపేద కుటుంబాల్లో రానురాను తగ్గిపోంతోంది. అందుకు వీటి ధరల పెరుగుదలే కారణంగా చెబుతున్నారు. 2014నాటికి కిలో మటన్ రూ.300ఉండగా ఇది నేడు రూ.900కు చేరింది. మటన్ ధరల్లో పెరుగుదలే తప్ప తగ్గిన దాఖలాలు లేవంటున్నారు. చికెన్ ధరలు కూడా భారంగా మారుతున్నాయి. కిలో రూ.100లోపు ఉన్న చికెన్ నేడు రెండు వందలకు పెరిగిపోయింది. గుడ్లు సైతం అదేబాటలో ఉన్నాయి. రెండు రూపాయలు ఉన్న గుడ్డు నేడునాలుగురూపాయాలకు పెరిగిపోయింది. రిటైల్ లో గుడ్డు రూ.5కు చేరింది.

**వినోదము బరువే:**

పగలంతా శ్రమించే దినసరి కార్మికులు, దినసరి కూలీలు వ్యవసాయ కార్మిక కుటుంబాలకు కాస్త మనసుకు ఉల్లాసం నింపే వినోదం కూడా బరువుగా మారింది. పేదల ఇల్లలో టీవిలు ఉన్నప్పటికీ వాటిని అలంకార ప్రాయంగా పెట్టుకోవాల్సి వస్తోంది. ఛానళ్ల ధరలు కూడా పేద కుటుంబాలకు అందుబాటులో లేకుండా పెరుగుతున్నాయి. ఏటా చానళ్ల ప్రసారం కోసం సగటున రూ.3000 భరించేందుకు పేద కుటుంబాలు జంకాల్సివస్తోంది. నిత్యావసర ధరల పెరుగుదలలో కడుపు నిండా తిండి కరువై , సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు తిరుగుతున్నారు.

## పార్లమెంటు ఓట్ల లెక్కింపుకు ప్రతి నియోజవర్గానికి 14టేబుల్స్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జూన్ 4 వ తేదీన జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాల్ లోనే ప్రత్యేకంగా పార్లమెంట్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆచార్యా నాగార్జున యూనివర్శిటీలోని ఆర్కిటెక్చర్ ప్లానింగ్ కాలేజీ విభాగంలో తాడికొండ , సివిల్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో మంగళగిరి , తెనాలి , ప్రత్తిపాడు , ధర్మల్ సైన్స్ ల్యాబ్ ( వర్క్ షాప్) లో పొన్నూరు ,ఈసిఈ ఈఈఈ బ్లాక్ లో గుంటూరు పశ్చిమ గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధించిన పార్లమెంటు ఓట్ల లెక్కింపుకు ప్రతి నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ , ఈటిపిబిఎస్ ఓట్ల లెక్కింపుకు సెంట్రల్ బ్లాక్ లో 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీలో వున్న అభ్యర్ధులు టేబల్ కు ఒకరు చొప్పున ఏజెంట్లను నియమించుకోవాలని , మే 30 వ తేది నాటికి వారి వివరాలు అందిస్తే గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. పోటీలో వున్న అభ్యర్ధితో పాటు ముఖ్య ఏజెంట్ ఒకరు అన్ని నియోజకవర్గాలలో జరుగుతున్న పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్ ను పరిశీలించుకునే అవకాశం వుంటుందన్నారు. పోటీలో వున్న అభ్యర్డుల సమక్షంలో జూన్ 3 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరు కలక్టరేట్ లోని ఈటిపిబిఎస్ ఓట్లతో పాటు, అన్ని నియోజకవర్గాల్లోని గుంటూరు పార్లమెంట్‌కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ పెట్టెలు ఆచార్య నాగార్జున యూనివర్శిటీకి తరలించడం జరుగుతుందని, అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ రోజు జూన్ 4 వ తేది అభ్యర్థులు , వారి ఏజెంట్లు ఉదయం 6 గంటల సమయానికి ఆచార్య నాగార్జున యూనివర్శిటీకి చేరుకుంటే వారి సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ల సీల్ తీసి పోస్టల్ బ్యాలెట్ , ఈవియం ల ఓట్ల కౌంటింగ్ కు సిద్దం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఫలితాలు రౌండ్ల వారీగా అన్ని నియోజకవర్గాల కౌంటింగ్ హాల్స్ నుండి ఎప్పటికప్పుడు తెప్పించి రిటర్నింగ్ అధికారి టెబుల్స్ వద్ద ప్రదర్శించడం జరుగుతుందన్నారు. పోటీలో వున్న అభ్యర్డులు కౌంటింగ్ పై అవగాహన వున్న వారిని ఏజెంట్లుగా నియమించుకోవాలన్నారు. గుర్తింపు కార్డు వున్న వారిని మాత్రమే కౌంటింగ్ హాల్‌లో సంబంధిత టేబుల్ వరకు అనుమతించడం జరుగుతుందని, సెల్ ఫోన్లు అనుమతించరని, పేపర్, పెన్ను తీసుకొనివెళ్ళ వచ్చున్నారు. కౌంటింగ్ హాల్ కి వంద మీటర్ల దూరం వరకు మాత్రమే వాహనాలను అనుమతిస్తారని, నిర్దేశించిన ప్రాంతాలలోని వాహనాలు నిలుపుకొని కౌంటింగ్ సెంటర్ కు రావల్సి వుంటుందన్నారు. కౌంటింగ్ కు సంబంధించి ఉత్పన్నమయ్యే అన్ని అంశాలను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే రిటర్నింగ్ అధికారులు, పరిశీలకులు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు, ఐటి నోడల్ అధికారి రఘు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీలో వున్న అభ్యర్డులు, వారి ప్రతినిధులు, ఎలెక్షన్ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

## యువతా.. తస్మాత్ జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

మధ్య వ్యక్తుల సమక్షంలో రాజీ కుదుర్చుకొని లబ్ధి పొందుతున్న సంఘటనలు ఇటీవల కాలంలో వెలువడుతున్నాయి. .దీనివల్ల పరువు పోతుందనే భయంతో కొందరు కుర్ర కారు ఆత్మహత్యలకు పాల్పడేందుకు సిద్ధమవుతున్నప్పటికీ, చట్టాలు ఆడపిల్లలకు అనుకూలంగా ఉండటంతో వాటిని ఆసరాగా చేసుకొని యువతను భయపే డుతూ వారి జీవితాలతో ఆటలాడుకుంటున్న మహిళల పట్ల యుక్త వయసు కలిగిన యువకులు అప్రమత్తంగా ఉండాలని పలువురు అంటున్నారు. వీటిపై పోలీసు అధికారులు మహిళా సంఘాల నాయకులు చర్యలు తీసుకోవడంతో పాటు వారికి సహకరించకుండా ఉన్నట్లయితే మరొకరికి న్యాయం జరుగుతుందని యువత అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు . పలు ఫిర్యాదులలో అదే కేసు పదే పదే వస్తే వాటిపై విచారణ చేపట్టి న్యాయ అన్యాయాలు నిర్ణయించి యువతకు న్యాయం చేయవలసిందిగా ప్రజల కోరుతున్నారు. ప్రేమ పేరుతో ప్రలోభాలకు గురై జీవితాలు నాశనం చేసుకోవద్దని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మహిళను భూదేవితో పోల్చి తల్లి స్థానంలో ఉండి ఆదరించాల్సిన కొందరు మహిళలు అరాచకాలకు పాల్పడుతూ యువతను పక్కదోవ పట్టిస్తూ వారి జీవితాలతో ఆట్లాడుకుంటున్నారని అభిప్రాయాలు లేకపోలేదు. ఇటువంటి సంఘటనలు ఇటీవల కాలంలో ఇటువంటి సంఘటనలు జిల్లాలో అధికమయ్యాయని పరిశీలకులు అంటున్నారు. ఏది ఏమైనా ఇటువంటి మహిళలపై యువత అప్రమత్తంగా ఉండాలని ,అధికారులు కూడా ఇటువంటి వారిపై తగు కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి, అవగాహన కలిగించడంతోపాటు, ప్రజలకు మేలు చేసి, యువత తల్లిదండ్రుల శోఖానికి గురికా కుండా చూడాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలు వాపోతున్నారు. చట్టాలు మహిళల వైపు ఉన్నాయని సాకుతో ఎదుటి వ్యక్తికి అన్యాయం చేసే పోలీసులపై అవగాహన కలిగి ఉన్న అధికారుల దృష్టికి ఆ సమస్యలను తీసుకుపోయే విధంగా ఉండాలని న్యాయనిపులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు యువతకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు ప్రలోభాలకు గురికాకుండా చూడాల్సిందిగా యువత తల్లిదండ్రులు కోరుతున్నారు.

## దాచేపల్లి లోని సీడ్స్ షాపులపై విజిలెన్స్ అధికారుల దాడులు

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా పురుగు మందులు అమ్ముట 1971 ప్రకారం నేరం కావున 30 కేజీల బరువు గల 60 ప్యాకెట్ల పురుగు మందులు రూ.1,25,160/- విలువ గల వాటికి అక్కడ గుర్తించి అమ్మకాలను నిలిపివేశారు. ఈ రెండు షాపులలో కలసి మొత్తం రూ. 3,32,520/- విలువ గల విత్తనాలు , పురుగు మందుల అమ్మకాలకు "స్టాప్ సేల్" నోటీసులను జారీ చేశారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం .రామచంద్రయ్య, స్థానిక వ్యవసాయ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేందుకు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

సహకరించాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రంలోనికి రిటర్నింగ్ అధికారి ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డులను తప్పనిసరిగా ధరించాలని, సెల్ ఫోన్ లను కేంద్రంలోనికి అనుమతించబడదు అని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు 5, ఈ.వి.యం ల ఓట్ల లెక్కింపుకు 14 టెబుల్స్ కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ.వి.యం ల స్ట్రాంగ్ రూమ్ ఉదయం 6.30 గంటలకు ఓపెన్ చేయుట జరుగుతుందని, అభ్యర్ధులు నిర్దేశిత సమయానికి స్ట్రాంగ్ రూమ్ వద్దకు రావాలని కోరారు. సమావేశంలో ఏఆర్ఓలు సి.హెచ్ శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, సూపరిండెంట్లు పద్మ, సాంబశివరావు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్, పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్ధులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనేరులోకి దూకిన వ్యక్తి మృతదేహం లభ్యం



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** గుంటూరు ఆర్ అగ్రహారంకు చెందిన కొనగల్ల మురళీకృష్ణ (53) కోనేరు లోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృత దేహాన్ని శుక్రవారం లాలాపేట పోలీసులు వెలికి తీశారు. మృతుడు కోనేరు సమీపంలోని మురళీకృష్ణ ఆలయం వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్నారు. ఇతను గోతాల వ్యాపారం చేసుకుంటూ... గురువారం సాయంత్రం ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆర్ధిక సమస్యలు, అనారోగ్యం కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ దేవ ప్రభాకర్, ఎస్సై సుబ్బారావులు మృతదేహాన్ని వెలికి తీయించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నానో డీఏపీ వచ్చేసింది..!!

- గత ఏడాది వచ్చిన యూరియా
- పంటలపై వేగంగా పనిచేసే నానో డి ఏ పి
- రైతుకు ఎంతో మేలు చేస్తుందంటున్న అధికారులు
- డెల్టాలో వాడే అవకాశం
- ద్రవ రూపంలో అందుబాటు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

**పంట దిగుబడి గణనీయంగా పెరుగాలన్నా, ఉత్పత్తులు నాణ్యంగా రావాలన్నా గుళికల రూపంలో ఉన్న డీఏపీ(డై-అమోనియం ఫాస్ఫేట్)నే అందరూ వాడుతారు. ప్రస్తుతం రైతులు మోతాదుకు మించి వీటిని కుమ్మరించడం వల్ల నేలలో భాస్వరం నిల్వలు పెరుగడంతో పాటు నీరు, వాయుకాలుష్యం ఎక్కువై అనర్థాలకు దారితీస్తుంది,. ఈ సమస్యను అధిగమించేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు కొత్తగా, నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి తయారుచేసిన నానో డిఏపిని మార్కెట్లోకి తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గత.ఏడాది యూరియాను తీసుకువచ్చి మంచి ఫలితాలు సాధించినట్లు. వ్యవసాయా ధికారులు చెబుతున్నారు. దీనివల్ల పంట దిగుబడి పెరగడంతో పాటు మొక్కకు నాణ్యమైన పోషకాలు మాత్రమే అందుతాయని తెలుస్తోంది. నానో డీఏ పై మరికొన్ని ప్రయోగాలను కూడా చేస్తున్నారు.. ఏడాది వచ్చిన నానో యూరియా కొన్ని తెలంగాణ జిల్లాల్లో మంచి ఫలితాలు వచ్చినట్లు కూడా చెబుతున్నారు.....**

ఇక ద్రవరూపంలో అందుబాటులోకి..పెద్ద పెద్ద బస్తాలకు చెల్లుచీటి. జేబులో పెట్టుకొని తీసుకెళ్లొచ్చు. అర లీటర్ బాటిల్‌కు రూ.600. రైతులకు ఆర్థికంగా లాభం. తక్కువ ఖర్చు.. ఎక్కువ ప్రయోజనం అందుబాటులోకి తెచ్చిన ఇఫ్కో సంస్థ తీసుకొచ్చింది. పంట ది గుబడిగణనీయంగా పెరుగాలన్నా, ఉత్పత్తులు నాణ్యంగా రావాలన్నా గుళికల రూపంలో ఉన్న డీఏపీ(డై-అమోనియం ఫాస్ఫేట్)నే అందరూ వాడుతారు. ప్రస్తుతం రైతులు మోతాదుకు మించి వీటిని కుమ్మరించడం వల్ల నేలలో భాస్వరం నిల్వలు పెరుగడంతో పాటు నీరు, వాయుకాలుష్యం ఎక్కువై అనర్థాలకు దారితీస్తోంది. ఈ పరిణామాలతో రంగంలోకి దిగిన ప్రఖ్యాత ఎరువుల తయారీ సంస్థ ఇఫ్కో పలు పరిశోధనల తర్వాత ద్రవరూపంలో డీఏపీని అందుబాటులోకి తీసుకొచ్చింది. బస్తాల బాధ తప్పించి జేబులో పెట్టుకొని తీసుకెళ్లేలా రూపొందిన ఈ 'నానో డీఏపీ' బాటిల్స్ వల్ల రైతులకు ఖర్చు తగ్గడమే గాక ఆర్థికంగా లాభం చేకూరనున్నది.

**పనితీరు ఇలా..**

గుళికల కంటే ద్రవరూప డీఏపీ వల్ల రైతులకు అనేక ప్రయోజనాలున్నాయి. ఎరువుల దుకాణంలో బస్తాలను కొనుక్కుని పంట క్షేత్రానికి తరలించాలంటే తలకు మించిన భారమవుతుంది. తప్పని సరిగా వాహనం ఉంటేనే బస్తాలను తీసుకెళ్లడం వీలవుతుంది. పొలాల వద్దకు దారి లేని రైతులకైతే మరీ ఇబ్బందిగా ఉంటుంది. అదే నానో డీఏపీని చాలా సులువుగా జేబులో పెట్టుకొని కూడా పంట వద్దకు తీసుకెళ్లి పిచికారీ చేసుకోవచ్చు. ఎలాంటి పర్యావరణ సమస్యలుండవు. చేనులో నేరుగా ఆకులపై పడి తొందరగా పనిచేస్తుంది. గుళికల బస్తా పని చేయాలంటే 10 నుంచి 12రోజుల సమయం పడుతుంది. అదే ద్రవరూప డీఏపీ అయితే కేవలం 3 నుంచి 5 రోజుల్లో తన పనిని ప్రారంభిస్తుంది. ఈ ద్రవరూప డీఏపీలో 8శాతం నత్రజని, 16శాతం భాస్వరం మిళితమై ఉంటుం ది. 100 నానోమీటర్ కంటే తక్కువ ఘనపరిమాణం ఉండడం వల్ల పంటలకు మంచి పోషకాలు త్వర గా అందుతాయి. దీని వల్ల పంట నాణ్యత, దిగుబడి కూడా పెరుగుతుంది. 90శాతం మందు పంటపైనే పనిచేస్తుంది. ఒక డీఏపీ బస్తాకు సమానంగా పనిచేసేటువంటి 500 మిల్లీలీటర్ల డీఏపీ బాటిల్ ధర రూ.600 ఉంది. అంటే రైతులకు ఒక్కో బస్తాపై రూ.800 మిగులుతాయి. ఇదిలా ఉంటే రానున్న రోజుల్లో ఇఫ్కో సంస్థ నానో జింక్ ను, నానో కాపర్‌ను కూడా ద్రవరూపంలో తీసుకురానున్నది.

**గతేడాది యూరియా.. ఇప్పుడు డీఏపీ**

పంట పొలాల్లో నత్రజని పాత్రను కూడా ఏమా త్రం తక్కువ చేయలేం. పంటల ఎదుగుదల, పచ్చదనం విషయంలో యూరియా బాగా పనిచేస్తుంది. అయితే యూరియాను కూడా ఇఫ్కో సంస్థ గతేడాది ద్రవరూపంలో తీసుకొచ్చింది. రైతులు కూడా వాడి బస్తాలో ని యూరియాకు సమానంగా లిక్విడ్ యూరి యా పనిచేసినట్లు గుర్తించారు. దీనికి తోడు ఇప్పుడు ద్రవ రూపంలోనె డీఏపీని ఇఫ్కో సంస్థ అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలే ఢిల్లీలోని ఇఫ్కో హౌస్‌లో ఆవిష్కరించిన ఈ నానో డీఏపీని మన రాష్ట్ర మార్కెట్లోకి విడుదల చేశారు. గుజరాత్‌లోని కలోల్, కాండ్లతో పాటు ఒడిశాలోని పారాదీప్‌ల్లో మొత్తం మూడు లిక్విడ్ డీఏపీ తయారీ కోసం భారీ ప్లాంట్ల ను ఇఫ్కో ఏర్పాటుచేసింది. ఇప్పటికే కలోల్ ప్లాంట్‌లో 25లక్షల టన్నుల గుళికల డీఏపీకి స మానంగా 5 కోట్ల ద్రవరూప బాటిళ్లను తయారు చేసి మార్కెట్లలోకి విడుదల చేశారు. 2025-26 నాటికి కంపెనీకి చెందిన 3 ప్లాంట్లు అందుబాటులోకి వచ్చి ఏటా 18 కోట్ల డీఏపీ బాటిళ్లను తయారుచేయాలని ఇఫ్కో లక్ష్యంగా పెట్టుకున్నది.

**రైతులకు ఎంతో మేలు..**

నానో ఎరువుల వల్ల రైతులకు మేలుం జరుగుతుంది. ఖర్చు తగ్గడంతో పాటు రవాణా భారం కూడా తగ్గుతుంది. గతేడాది అందుబాటులోకి వచ్చిన నానో యూరియా పనితీరు బాగానే ఉన్నట్లుగా ఫీడ్‌బ్యాక్ వచ్చింది. ఇప్పుడు ఇఫ్కో తెచ్చిన నానో డీఏపీ కూడా బాగానే ఉంటుందని ఆశిస్తున్నాం. పాడైపోతున్న పర్యావరణాన్ని ఈ నానో ఎరువుల వల్ల కొంతమేర కాపాడిన వారమవుతాం. వ్యవసాయంలో వస్తున్న మార్పులను రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకొని పాటించాలి.


### వి.ఐ.టి - ఏ.పి విశ్వవిద్యాలయంలో ఘనంగా

# 7వ విశ్వవిద్యాలయ దినోత్సవ వేడుకలు




**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** వి.ఐ.టి - ఏ.పి విశ్వవిద్యాలయంలో 7వ విశ్వవిద్యాలయ దినోత్సవ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జస్టిస్ సి. టి. రవి కుమార్ (జడ్జ్, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా) గౌరవ అతిదిగా అమిత్ చౌదరి (డైరెక్టర్, డాటా ప్లాట్ఫార్మ్, మైక్రోసోఫ్ట్, బెంగళూరు ) హాజరయ్యారు.ముఖ్య అతిది జస్టిస్ సి. టి. రవి కుమార్, గౌరవ అతిది అమిత్ చౌదరి, విశ్వవిద్యాలయ చాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ చేతులమీదుగా విశ్వవిద్యాలయ వార్షిక నివేదిక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జస్టిస్ సి. టి. రవి కుమార్ (జడ్జ్, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా) మాట్లాడుతూ అకాడమిక్ మరియు రీసెర్చ్ రంగాలలో బహుమతులు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. న్యాయ సూత్రాలను విస్మరించకూడదని అది సమాజానికి ఎంతో ప్రమాదకరమని తెలియచేసారు. జీవితంలో అంకిత భావంతో పనిచేస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని, కాబట్టి ప్రతి విద్యార్థి అంకిత భావంతో విద్యను అభ్యసించి మోహోన్నత శిఖరాలు చేరాలని సూచించారు. గౌరవ అతిది అమిత్ చౌదరి (డైరెక్టర్, డాటా ప్లాట్ఫార్మ్, మైక్రోసోఫ్ట్, బెంగళూరు ) మాట్లాడుతూ ఆధునిక విద్యలో డేటా ప్లాట్‌ఫారమ్‌లు మరియు సాంకేతికత యొక్క కీలక పాత్రను తెలియ చేశారు. మైక్రోసాఫ్ట్ చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరిస్తూ విఐటి-ఏపీ విశ్వవిద్యాలయం ఉన్నత విద్యలో చేస్తున్న కృషిని కొనియాడారు. మైక్రోసాఫ్ట్ ద్వారా అన్నివిధాలా విఐటి-ఏపీ విశ్వవిద్యాలయానికి సహకారం అందిస్తామని తెలియచేసారు. విఐటి వ్యవస్థాపకుడు మరియు ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ మాట్లాడుతూ విఐటి నాలుగు క్యాంపస్ లలో 80 వేల మంది విద్యార్థులుపైగా చదువుతున్నారని, అత్యుత్తమ విద్య విధానాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అందింస్తున్నామని, విద్యార్థులు సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని తెలియచేసారు. భారతదేశంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 27 శాతం మాత్రమే ఉందని, ఇది ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. యూనివర్సిటీ హయ్యర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించి వారి ఉన్నతవిద్యకు సహాయం చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 274 అకాడెమిక్ అవార్డులు, 12 ఎండోమెంట్ అవార్డులు, 241 అధ్యాపక అవార్డులు, 271 రీసెర్చ్ స్కాలర్స్ అవార్డులు సాధించిన విద్యార్థులు, అధ్యాపకలు మరియు సిబ్బందిని ప్రశంసించారు. అంతే కాకుండా 5 సంవత్సరాల సర్వీస్‌ను పూర్తిచేసిన 24మంది అధ్యాపకులు, 3 సిబ్బందిని సత్కరించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటా రెడ్డి విశ్వవిద్యాలయ ప్రగతిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డిప్యూటీ డైరెక్టర్ (స్టూడెంట్ వెల్ఫేర్) డాక్టర్ ఖాదీర్ పాషా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగి తాపసులకంటే శ్రేష్ఠుడు




**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**

యోగి తాపసులకంటే శ్రేష్ఠుడని చిన్మయ మిషన్ బ్రహ్మచారి సువీరానంద స్వామి అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై జరుబుల బంగారుబాబు సౌజన్యంతో శుక్రవారం శ్రీమద్భగవద్గీత %-% ఆత్మసంయమయోగః ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సువీరానందస్వామి ప్రవచిస్తూ యోగి శాస్త్రజ్ఞానుల కంటెను శ్రేష్ఠుడన్నారు. సకామకర్మలను ఆచరించేవారి కంటెను శ్రేష్ఠుడన్నారు యోగులందరిలోను శ్రద్ధాళువై, అంతరాత్మను నాయందే లగ్నమొనర్చాలని, శ్రీకృష్ణుడు అర్జునునికి బోధించాడన్నారు. భక్తివిశ్వాసములతో నిశ్చలమైన, దృఢమైన అనన్య భావముతో నాయందే స్థిరబుద్ధుడై ఉండమని కృష్ణుడు పలికారని తెలిపారు. నన్ను నిరంతరం భజించేవాడు పరమశ్రేష్ఠుడని అన్నారు. ఈ సందర్భంగా సువీరానందస్వామి ఆలయ కమిటి సభ్యులు, భక్తులు ఘనంగా సత్కరించారు.

## అట్రాసిటీ కేసు దర్యాప్తు వేగవంతం

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ రమేష్




**తెనాలి, మేజర్ న్యూస్ :** గురువారం గ్రామంలో ఉన్నం అరుణ్ కుమార్ పై జరిగిన దాడి కేసు వేగవంతంగా విచారణ చేపట్టారు.స్థానిక డీఎస్పీ ఎం.రమేష్ శుక్రవారం ఘటన స్థలాన్ని పరీశీలించి జరిగిన గొడవపై దర్యాప్తు చేశారు.ఏం జరిగిందనే విషయాలను పెట్రోల్ బంక్ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ అరుణ్ కుమార్ పై చేసిన దాడికి సంబంధించి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ప్రత్యక్ష సాక్షుల వద్ద నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నామన్నారు.బాధితుల వద్ద నుంచి కూడా వివరాలను సేకరించామన్నారు.ఈ కేసులో ఉన్న మరో కొంతమంది బాధితుల వద్ద నుంచి కూడా వివరాలు సేకరించాలన్నారు.ఈ దర్యాప్తులో డీఎస్పీ వెంట ఎస్ఐ కోటేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.ఎన్నికల కౌంటింగ్ వరకు వచ్చిన తర్వాత కూడా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

## వైభవంగా కంచి పరమాచార్య జయంతి

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**

స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయ ధార్మిక ప్రాంగణంలో శుక్రవారం కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి 131వ జయంతి వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేదపండితులచే ఆయుష్ హెూమం, మృత్యుంజయ హెూమం, సత్సంగ సభ్యులచే లలిత పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఆలయ పాలకమండలి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. స్థానిక మారుతీనగర్ మారుతీదేవాలయ ప్రాంగణంలో కంచి పీఠ 68వ పరమాచార్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి 131వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అలంకరణ జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆలయకమిటి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.



## సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను

# ప్రక్కదోవ పట్టించిన ఎన్డీఏ కూటమి, వైసీపీ పార్టీలు




### సీపీఎం పలనాడు జిల్లా జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య

సత్తెనపల్లి,మేజర్‌న్యూస్

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలను ఎన్డీఏ కూటమి,వైసిపి పార్టీలు ప్రక్కదోవ పట్టించాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య అన్నారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సిపిఎం పల్నాడు జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశానికి వై రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. కృష్ణయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రధానమైనటువంటి సమస్యలు అధిక ధరలు, నిరుద్యోగం, రాజధాని నిధులు, పోలవరం నిర్మాణం, విభజన హామీలు, ప్రత్యేక హోదా, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు, విద్యుత్ బిల్లుకు సవరణలు వంటి అనేక సమస్యలు రాష్ట్రాన్ని పట్టిపీడిస్తుండగా ప్రధాన రాజకీయ పార్టీలు ఏవి కూడా ఈ సమస్యలను చర్చకు రానీయకుండా కనీసం ప్రస్తావించకుండా ప్రక్కదో పట్టించాయని అన్నారు. ఒకరిపై ఒకరు ఆవేశపూరితంగా విమర్శలు చేసుకుంటూ కుల, మత ప్రభావం, డబ్బు మద్యం ప్రభావంతో ఎన్నికలు సాగిపోయాయని అన్నారు. అయినప్పటికీ రాబోయే ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు ఏవచ్చినప్పటికీ రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు ఐక్యమై చైతన్యవంతంగా ఎదుర్కొని సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన రాష్ట్రానికి రావలసిన హక్కులను వనరులను సాధించుకునేందుకు నూతనంగా ఏర్పడే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు. దేశం ఫైనాన్స్ క్యాపిటల్ లో బందీ అయి ఉన్నదని అన్నారు.గత పది సంవత్సరాల కాలంలో 250 ప్రజా వ్యతిరేక చట్టాలు చేయబడ్డాయని అన్నారు . ఈ చట్టాల ఆమోదానికి రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు మద్దతుగా నిలిచాయని అన్నారు.కేంద్రంలో ఏర్పడిపోయే ప్రభుత్వం ఆ చట్టాలను అమలు చేయ పూలు ఉంటుందని అన్నారు. ఈ ప్రజావ్యతిరేక చట్టాల అమలుతో దేశ ప్రజానీకమంతా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజానీకమంతా సంఘటితమై ప్రజా వ్యతిరేక వినాశకర విధానాలను తిప్పికొట్టేందుకు దేశ ప్రజానీకమంతా సమాయతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. జులై 4న జరిగే ఎన్నికల కౌంటింగ్ లో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాబోయే తొలకరిలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని అన్నారు.కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు అందజేసి విత్తనాలు, రుణాలు, ఎరువులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయని అంటున్నారని ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ కాలువలకు మరమ్మత్తులు చేపట్టి చెట్లు పూడిక తీయించి నీరు సరఫరా అయ్యేట్లు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వర్ రెడ్డి,ఎస్ ఆంజనేయ నాయక్,ఏవిఎన్ గోపాలరావు, నాయకులు గుంటుపల్లి బాలకృష్ణ,శివకుమారి, పెండ్యాల మహేష్,కట్టా శివ దుర్గారావు, జడా రాజ్ కుమార్, అనుముల వీర బ్రహ్మం, గద్దె ఉమాశ్రీ,గుంటుపల్లి రజిని, ఆంజనేయరాజు, వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా రిషీకకు 25,000/- పారితోషికం




నరసరావుపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని ప్రకాష్ నగర్ తిలక్ స్కూల్ లో జరిగిన శ్రీనాథ సాహితీ పరిషత్ మరియు ఆంధ్ర చైతన్య గ్రూపు వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రకాష్ నగర్ లోని శ్రీ తిలక్ మున్సిపల్ హై స్కూల్నందు నిర్వహించామని పరిషత్ కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి చెప్పారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు నరసింహారావు అధ్యక్షత వహించారు . విద్యార్థులకు బుద్ధుడు ధర్మము, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై బౌద్ధమత ప్రభావము అనే అంశాలపై వకృత్వము పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రధానం జరిగినది.పండిట్ ఈఊరి వెంకట రెడ్డి బుద్ధుని పై పద్యాలను ఆలపించారు.యువ రచయిత వెంకటేష్ నేటి సమాజానికి యువతకు బుద్ధుని బోధనలు అవసరమని చెప్పాడు. జన విజ్ఞాన వేదిక చలమారెడ్డి విద్యార్థులకు మూఢనమ్మకాలపై అపోహలను తొలగిస్తూ మాట్లాడారు.బుద్ధుడు కుటుంబ నేపథ్యం ,జ్ఞానోదయం, మహాభినిష్క్రమణం, ధర్మ చక్ర ప్రవర్తనం ,అశోకుడు బౌద్ధమత ప్రచారం, మహాపరి నిర్వాణం మున్నగు అంశాలపై రామిరెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. ఆంధ్ర చైతన్య గ్రూప్ తరపున పదో తరగతి 2024 పరీక్షలలో 593 మార్కులు సాధించిన జి.రిషిక ని అభినందిస్తూ 25 వేల రూపాయలు నగదు ను విద్యా ఖర్చుల నిమిత్తం రామిరెడ్డి అందజేశారు. హెడ్ మాస్టర్ శ్ నరసింహారావు రామిరెడ్డి చేస్తున్నా సేవాకార్యక్రమాల ను కొనియా డారు. రిషిక కు సహాయం చేయడం గొప్ప విషయం అని కృతజ్ఞతలు తెలియజేశారు.

## జంగాలపల్లి గ్రామాల్లో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

నూజెండ్ల, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికల అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన అల్లర్లకు పోలీసులు చెక్ పెట్టారు. గ్రామాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఐనవోలు పోలీసులు మండలంలోని జంగాలపల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు.గ్రామంలో మారణాయుధాలు, నాటు బాంబులు ఏమైనా ఉన్నాయేమో అని సోదాలు నిర్వహించారు. అయితే గ్రామంలో ఎక్కడకూడా ఎటువంటి మారణాయుధాలు దొరకలేదని పోలీసులు తెలిపారు. అనంతరం గ్రామంలోని ఎటువంటి పేపర్ లేని కొన్ని బైకులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎటువంటి అల్లర్లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ముఖ్యంగా యువత ఇటువంటి రాజకీయ అల్లర్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు.ఓటు వినియోగించుకోవడం పౌరుడి ప్రాథమిక హక్కు అయితే

రాజకీయ అల్లర్లకు దూరంగా ఉండటం నైతిక హక్కుగా ప్రతిఒక్కరు భావించాలి అని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

## నాలుగు దశాబ్దాల సామాన్య దర్జీకి సన్మానం

నరసరావుపేట, మేజర్‌న్యూస్

సహాపడినవారిని క్షణకాలంలోనే మరిచిపోతున్న ఈ తరుణంలో.. సుమారు నాలుగున్నర దశాబ్దాలుగా తమ కుటుంబ సభ్యులకు ఓ దర్జీగా తన వృత్తి నైపుణ్యంతో ఇతోధికంగా సేవలందిస్తున్న ఓ సామాన్య దర్జీని సత్కరించాలన్న ఆలోచన చేసింది ఆచరణలో పెట్టింది ఆ కుటుంబం. వివరాల్లోకివెళితే ..పట్టణంలోని ప్రముఖ పాస్టర్ బొంతా స్వర్ణరాజు అలియాస్ బంగారుబాబు కుటుంబ సభ్యులకు స్థానిక నరసరావుపేట రైల్వేస్టేషన్ స్టేషన్ రోడ్డులోని లక్ష్మి నరసింహ డీలక్స్ షాపింగ్ కాంప్లెక్స్ లో దర్జీ అయిన షేక్ బాషా సాహెబ్ కొన్ని సంవత్సరాలుగా దుస్తులు కుడుతున్నాడు. ఎవరికి ఏకష్టమొచ్చినా సహాయసహకారాలు అందించే స్వర్ణరాజుతో అనుబంధ మేర్పడింది. ఇన్నాళ్ళు తమకు దర్జీగా సేవలందిస్తూ పొట్టకూటికోసం పారితోషికం తీసుకున్న బాషాను ఆత్మీయంగా సన్మానించాలన్న సదుద్దేశ్యంతో బొంతా స్వవర్ణరాజు కుటుంబం నిర్ణయించి శుక్రవారం స్థానిక వినుకొండరోడ్డులోని తాళ్ళూరినగర్లో తమస్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రభువు ప్రార్థనా కార్యక్రమంలో బాషాను ఘనంగా సత్కరించారు. స్వర్ణ రాజు, ఆయనకుటుంబసభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని ప్రార్థనా కార్యక్రమంలో




పాల్గొన్న ప్రతివక్కరు అభినందించారు. కార్యక్రమంలో బొంతా స్వర్ణ రాజు, బెంజమ్మ, బొంతా నాగ రాజు, లక్కెపోగు బాబు శ్యాం ప్రసాదు, లక్కెపోగు రాకేష్, నాగాభుషణ్, అమెరకా నుండి వచ్చిన బొంతా విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## జీవి విజయాన్ని కాంక్షిస్తూ కాకని బాజి బాబా దర్గాలో దువా కార్యక్రమం




వినుకొండ, మేజర్‌న్యూస్

నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని, లావు శ్రీకృష్ణదేవరాయలు ఎంపీగా గెలుపొందాలని మరి యు జీవి ఆంజనేయులు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించాలని కాంక్షిస్తూ శుక్రవారం కాకాని బాజీ బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మైనా రిటీ నాయకులు.గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఆగిన అభివృద్ధి తిరిగి ప్రారంభం కావాలని,అమరావతి రాజధాని నిర్మాణం జరగాలని కోరుకున్నట్లు వారు చెప్పారు.జీవి ఆంజ నేయులు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ సాధించి కూటమి ప్రభుత్వంలో మంత్రి కావాలని కాకాని బాజీ బాబా దర్గాలో దువా నిర్వహించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలు గు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ జానీ,మైనార్టీ నాయకులు అహ్మద్ సన,జిల్లా తెలుగు యువత సోషల్ కోఆర్డినేటర్ షేక్ ఫరూక్,పట్టణ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్ ఖాజ,మైనార్టీ నాయకులు రఫీ, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఏమిటి చంద్రశేఖర్ ఎలా ఉన్నారని పరామర్శించిన బుల్లితెర నటులు




నరసరావుపేట ,మేజర్ న్యూస్

ఏమిటి చంద్రశేఖర్ ఎలా ఉన్నారు..ఆరోగ్యం బాగుంటున్నదా...అని ప్రముఖ సినీ ,టివి సీనియర్ దర్శకులు రేలంగి నరసింహారావు పట్టణంలో సుపరిచితులు సినీ టివి ,రంగస్థల కళాకారులు బివి చంద్రశేఖర్ ను పలకరించారు.నాదెండ్ల మండలం సాతులూరులో జరుగుతున్న నాటకపోటీలకు ముఖ్య అతిధిగా హజరయ్యేందుకు రేలంగి నరసింహారావు నరసరావుపేట కు వచ్చారు.గతంలో తన టివి సిరియల్స్ లో నటించిన చంద్రశేఖర్ గురించి వాకబుచేశారు.గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలియడంతో శుక్రవారం ఆయన లింగంగుంట్ల లోనిచంద్రశేఖర్ స్వగృహనికి విచ్చేసి చంద్రశేఖర్ ను పరామర్శించి ,యోగక్షేమాలను అడిగితెలుసుకు న్నారు. ఈసందర్భంగా తనగురుతుల్యులైన రేలంగినరసింహరావును గౌరవంగా చంద్రశేఖర్ దంపతులు ఆయనను సత్కరించారు. కార్యక్ర మంలో పట్టణ కళాకారులు కె.రంజిత్ కుమార్, షేక్ బాజన్ ,గుబ్బా సురేష్ ,వసంతవిహర్ చంద్ర ,బ్యాంకు సుబ్బారావు తదితరులు పాల్గోన్నారు.

## అంగరంగ వైభవపేతంగా గురూజీ జన్మదిన వేడుకలు

వినుకొండ, మేజర్‌న్యూస్



మండలంలోని విటంరాజు పల్లి గ్రామం వద్దగల సాయి బృందావనం హిమాలయ గురుదేవుల జన్మదిన వేడుకలు శనివారం ఉదయం ఏడు గంటలకు సాయి బాబా గుడి నందు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. సాయి బాబా మూలవిరాట్ విగ్రహానికి అభిషేకములు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు పూజ శ్రీ హిమాలయ గురుదేవులకు మంగళ స్నానములు పాదపూజ పుష్పాభిషేకము కార్యక్రమములు జరుగునన్నారు.పదకొండు గంటల నుండి ఆయుష్ హెూమం కార్యక్రమం జరుగునని,మధ్యాహ్నం ఒంటిగంటకు మహా పూర్ణాహుతి కార్యక్రమం జరుగునని అనంతరం అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు.కార్యక్రమానికి భారీ స్థాయిలో మహిళా భక్తులు గురూజీ శిష్యులు పాల్గొంటారని శాంతి ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు పెండ్యాల వెంకట మోహన్ రావు కనిగండ్ల కోటేశ్వరరావు, పెండ్యాల పుల్లారావు,కొప్పు రావూరి సుధాకర్,ముని రెడ్డి తదితరులు తెలిపారు.

## మారణాయుధాలు దాచుకుంటే కఠిన చర్యలు: ఎస్సై రాజశేఖర్



మాచర్ల, మేజర్‌న్యూస్


పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాచర్ల రూరల్ పరిధిలోని జమ్మలమడక గ్రామంలో తనిఖీలు రూరల్ ఎస్సై కే రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో 12 టూవీలర్లు,ఒక ఆటోను సరైన పత్రాలు లేనందున స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. గ్రామాలలోని ఇళ్లలో ఏలాంటి మారణాయుధాలు ఉంచుకున్నా,పెట్రోలు విక్రహించినా,గొడవలకు పాల్పడిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై కే రాజశేఖర్ తెలిపారు.

# ఢిల్లీ వినియోగదారుల సంఘాలలో చేరీ మోసపోకండి

## క్యాప్కో రాష్ట్ర కార్యదర్శి హెచ్.ఎస్.రామకృష్ణ

పల్నాడు క్రైమ్ రిపోర్టర్, మేజర్‌న్యూస్

పుట్ట గొడుగులుగా వస్తున్నా ఢిల్లీ రిజిస్ట్రేషన్ ఉన్న వినియోగదారుల సంఘాలు ఇతర రాష్ట్రలలో వినియోగదారుల రక్షణ చట్టం పై పని చేయడం కోసం ఆసక్తి కల వారికి రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్ష పదవులు అమ్ముకొంటూ మోసానికి పాల్పడుతున్నాయి అని కాప్కో రాష్ట్ర కార్యదర్శి హెచ్.ఎస్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పదవికి 30 వేల నుండి 50 వేల వరకు వసూల్ చేస్తున్నారు. ఈ రాష్ట్ర అధ్యక్షులు జిల్లాకి అధ్యక్షులని, అలాగే జిల్లా వారు మండల అధ్యక్షులని నియామకం పదవి బట్టి వసూల్ చేస్తున్నారని తెలిపారు. వీరికి జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్, జిల్లా విజిలన్స్ లాంటి పోస్టు కి నామినేట్ చేస్తాము అని డబ్బులు వసూల్ చేస్తున్నారని రామకృష్ణ తెలిపారు. ఈ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్, విజిలెన్స్ కమిటీలలో లోకల్ గుర్తింపు ఉన్న వారిని మాత్రమే తీసుకొంటారు అని, 1986 నుండి ఇప్పటి వరకు ఈ ఢిల్లీ సంఘాల సభ్యులు ఎవర్ని తీసుకోలేదని, ఈ సంఘాల మాయలోపడి డబ్బులు పోగొట్టుకోవద్దని తెలిపారు. ఇంకా కొన్ని సంఘాలు పెట్రోల్ బంక్, రైస్ మిల్లర్ల వద్ద, అలాగే హెూటల్స్, స్వీట్ షాప్స్ వద్ద దాడులు ఎలా నిర్వహించాలి వారి దగ్గర డబ్బులు ఎలా వసూలు చేయలి అనే విషయాల పై శిక్షణా శిబిరంలు ఏర్పాటు చేస్తూ ఈ వినియోగ దారుల రక్షణ చట్టంని భ్రష్టు పట్టిస్తున్నారు. మరికొన్ని సంఘాలు రాష్ట్ర, జిల్లా కన్స్యూమర్ కమీషనర్ ప్రెసిడెంట్ కి, మెంబెర్స్ కి సన్మానం చేసి వారితో ఫోటోస్ తీసుకొని, బయట మాకు వారికి మంచి పరిచయాలు ఉన్నాయి అని చెప్తూ వ్యాపారులని బెదిరిస్తున్నారు. ఇంకా కొన్ని సంఘాలు కొంతమంది అడ్వకేట్లని మెంబెర్స్ గా జాయిన్ చేసుకొని రాబోయే రోజులలో మీకు కమిషన్ లో మెంబర్స్ గా అపాయింట్మెంట్ చేయిస్తాం అంటూ వేల రూపాయలు మెంబెర్షిప్ క్రింద వసూల్ చేస్తున్నారు. ఇంకా కొన్ని సంఘాలు ఏదయినా ప్రోడక్ట్ రిపేర్ వస్తే 10 మంది ఆ షాప్ పై దాడి చేయడం, వారిని బెదిరించి వేరే ప్రోడక్ట్ పట్టుకొని పోవడం లాంటివి చేస్తున్నారు. ఇలాంటివి చేయడానికి ఏ సంఘాలకీ అధికారం లేదు. ఏదయినా ఫిర్యాదు వస్తే నోటీసు ఇవ్వాలి తప్పా ఇలా షాప్ యజమానులని బెదిరించడం నేరం. దయచేసి ఇలాంటి సంఘాలలో సభ్యులు ఎవరు జాయిన్ అవ్వవద్దు. అలా ఇటువంటి సంఘాలలో చేరి పోలీస్ కేసులలో ఇరుక్కోవద్దు. మరికొంత మంది ప్రభుత్వంలో ఉండి కమీషన్, ఫోరమ్ లాంటి పేర్లుతో తమ సంఘాలు రిజిస్ట్రేషన్ చేసుకొని మేము ప్రభుత్వ సంస్థ అని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, సివిల్ సప్లయిస్ కమీషనర్ ఈ పేర్లు వెంటనే తొలగించమని, లేకపోతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేశారు అని, అలాగే ఈ వినియోగదారుల చైతన్యం లో మీరు కూడా పాలు పంచుకోవాలంటే 9247122720 ఫోన్ చేయవలసిందిగా రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) రాష్ట్ర కార్యదర్శి హెచ్.ఎస్. రామకృష్ణ తెలిపారు.



# గుంటి ఆంజనేయస్వామి దీక్షా స్వాముల చద్ది కార్యక్రమానికి లక్ష రూపాయల విరాళం

వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గుంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం హనుమాన్ దీక్ష స్వాములకు ఏర్పాటు చేస్తున్న చద్ది కార్యక్రమానికి దుర్గాంజనేయ ఇండస్ట్రీస్,అక్షయ క్యాటరింగ్ యజమాని ఇమిడి శెట్టి వెంకట సుబ్బారావు ఒక లక్ష రూపాయలు విరాళం ఇస్తున్న శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినుకొండ ప్రజల ఇంటి ఇలవేల్పు శ్రీ గుంటి ఆంజనేయస్వామి అని అన్నారు.కోరిన కోర్కెలు తీర్చే స్వామివారి పై ఎంతో భక్తితో మండుటెండలో 40 రోజుల పాటు దీక్ష తీసుకొని భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించుకునే హనుమాన్ దీక్ష స్వాముల చద్ది కార్యక్రమానికి మా కుటుంబం తరుపున లక్ష రూపాయలు విరాళం ఇవ్వటం ఆనందంగా ఉందన్నారు.చద్ది కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా శ్రీ గుంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో దీక్ష స్వాములకు చద్ది ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ఎంతో మంది భక్తులు తమ యొక్క సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు.దీక్ష స్వాముల చద్దికి యిమ్మడిశెట్టి సుబ్బారావు విరాళం ప్రకటించటం సంతోషంగా ఉందన్నారు అనంతరం చద్ది కమిటీ సభ్యులు సుబ్బారావును సన్మానించి అభినందించారు. స్వామివారి ఆశీస్సులు వారిపై ఉండాలని కోరుకుంటున్నామన్నారు.



# ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా శాంతి బాయి

మాచర్ల, మేజర్‌న్యూస్



ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలోని స్వాతంత్ర సమరయోధుల భవనం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా పల్నాడు జిల్లాకు సంబంధించిన ఉన్నత భావాలు కలిగిన డాక్టర్ సాంబేలు శాంతి బాయి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా గౌరవ అధ్యక్షులు పాలేల రామాంజనేయులు, అధ్యక్షులు పఠాన్ బాజీ, కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, సహాధ్యక్షులు చీర్ల కిరణ్, ఆర్థిక కార్యదర్శి జహీర్ అబ్బాస్,అదనపు కార్యదర్శి జనార్దన్ రెడ్డి,పిచ్చయ్య,గౌరవ సలహాదారు బాలకృష్ణ తదితరులు మంచి సమాజ సేవకులు, ఉద్యమకారిణి, నారీశక్తి అవార్డు రాష్ట్రపతి అవార్డు గ్రహీత సాంబేలు శాంతి బాయి ఆంధ్రాసిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషమన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల తీర్మానం మేరకు ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించి వారికి రావలసిన న్యాయమైన బకాయిల మొత్తం చెల్లించకపోయినా మరియు ఓల్డ్ పెన్షన్ సిస్టం హామీ అమలు చేయకపోయినా సెప్టెంబర్ 1న చలో విజయవాడ కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపడుతామని ఘంటాపదంగా ముక్తకంఠతో సభ్యులు తెలియజేశారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణ విద్యుత్ విని యోగదారులందరికీ విజ్ఞప్తి. ప్రకాష్ నగర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తుల నిమిత్తం మరియు లైన్లకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించుట నిమిత్తం ది 25-05- 2024 శనివారం రోజున ప్రకాష్ నగర్ ఏరియాలోని పార్క్ రోడ్డు, సెంటెన్స్ స్కూల్ రోడ్డు, క్రిస్టియన్ పాలెం మరియు కంభం పాలెం ఏరి యా నందు కరెంటు సరఫరా ఉద యం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం ఏర్పడునని విద్యుత్ శాఖ కార్యాలయం వారు తెలియజేశారు.

# కృష్ణమ్మ ఒడిలో హంసవాహనం పై నృసింహుడు

దాచేపల్లి, మేజర్‌న్యూస్





తంగెడ అతలి ఒడ్డున ప్రవిత్ర కృష్ణా నది తీరంలో స్వయంభుగా వెలసిన శ్రీ మట్టపల్లి లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శుక్రవారం ప్రాతఃకాల పూజలు నిర్వహించిన అర్చకులు తదుపరి లోక కళ్యాణార్థం కోసం అమ్మ వారికి సహ్రస కుంకుమార్చన శ్రీసూక్త సహిత మహాలక్ష్మీ యాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు భక్తులు ఆయురారోగ్యాలతో ఉండాలిని , సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంమృద్ధిగా పండాలని , మహాలక్ష్మీ హెూమాలు దేవస్థాన చైర్మన్ చెన్నూరి వారి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహిం చారు. సాయంత్రం పవిత్రమైన కృష్ణా నది పై రాజ్యలక్ష్మి చెంచులక్షి సమేతుడై లక్ష్మీ నృసింహ స్వామి హంసవాహన పై నదిలో విహరించారు. విద్యుత్ కాంతుల మధ్య నృసింహుడు నడియాడుతుంటే భక్తులు నారసింహ నామాంతో మట్టపల్లి క్షేత్రం ప్రతిధ్వనించింది. అశేష భక్తులు హంసవాహన సేవను తిలకించారు . ఈకార్యక్రమంలో చైర్మన్ మట్టపల్లిరావు విజయ్ కుమార్ ,అలయ అర్చకులు బ్రహ్మంచార్యులు, శ్రీనువాచార్యులు, పద్మనాభంచార్యులు, మార్తి నరసింహ మూర్తి , సీతారామశర్మ ,ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణా జాగ్రఫీ

## తెలంగాణ పరిశ్రమలు

**1. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇత్తడి కళ క్రింది ఏ ప్రాంతంలో కలదు?**
1. పెంబర్తి (జనగామ) 2. చేర్యాల (సిద్దిపేట)
3. పోచంపల్లి (యాదాద్రి భువనగిరి)
4. సిరిసిల్ల (రాజన్న సిరిసిల్ల)

**2. క్రింది వాటిని జతపరుచుము.**
1. తెలంగాణ స్పిన్నింగ్ మిల్లు ఎ. నాగర్ కర్నూల్
2. నటరాజ్ స్పిన్నింగ్ మిల్లు బి. సంగారెడ్డి
3. ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్లు సి. నిర్మల్
4. సూర్యలక్ష్మి కాటన్ మిల్లు డి. మేడ్చల్ మల్కాజ్‌గిరి
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**3. T-HART ని విస్తరించుము.**
1. Telangana State Handicrafts and Artision Rival with Telecommunication.
2. Telangana State Handicrafts and Ancient Rival with Telecommunication.
3. Telangana State Handicrafts and Artision Rival with Technology.
4. Telangana State Handicrafts and Ancient Rival with Telecommunication.

**4. వజీర్ సుల్తాన్ టొబాకో ఫ్యాక్టరీకి సంబంధించి ఈ క్రింది వాటిలో సరైనది ఏది?**
ఎ. దీనిని ఆజామాబాద్‌లో స్థాపించారు.
బి. 1920లో ఏర్పాటు చేసారు.
సి. స్వతంత్ర సంస్థగా 1983లో మారింది.
డి. ఇక్కడ ఛార్మినార్ సిగరెట్లను తయారుచేస్తారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4.ఎ, బి, సి, డి

**5. రాష్ట్రంలో మొదటిదశలో అభివృద్ధి చేసే పారిశ్రామిక కారిడార్లలో లేని పారిశ్రామిక కారిడార్ ఏది?**
1. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్
2. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్
3. హైదరాబాద్-మంచిర్యాల పారిశ్రామిక కారిడార్
4. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్

**6. రాష్ట్రంలో అత్యధిక పారిశ్రామిక యూనిట్లు గల జిల్లా?**
1. జయశంకర్ భూపాలపల్లి
2. మేడ్చల్ మల్కాజ్‌గిరి
3. రంగారెడ్డి 4. హైదరాబాద్

**7. ఈ క్రింది సిమెంట్ కంపెనీలు స్థాపించబడిన ప్రదేశాలను జతపరుచుము.**



1. నాగార్జున సిమెంట్ ఎ. వాడపల్లి (నల్గొండ)
2. ఎసిసి సిమెంట్ బి. బసంత్‌నగర్ (పెద్దపల్లి)
3. కేశోరామ్ సిమెంట్ సి. మంచిర్యాల
4. రాశి సిమెంట్ డి. మఠంపల్లి (సూర్యాపేట)
1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**8. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - తెలంగాణ రాష్ట్రమంతటా సిమెంట్ పరిశ్రమ వ్యాపించి ఉన్నది.
కారణం (ఆర్) : రాష్ట్రంలో సున్నపురాయి నిల్వలు అత్యధికంగా ఉన్నందువలన
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**9. సిర్పూర్ పేపర్ మిల్లుకు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. ఇది రాష్ట్రంలో తొలి కాగితపు పేపర్ మిల్లు.
బి. దీనిని 1938 సం.లో నిర్మాణం చేపట్టగా 1942 నుండి కాగితపు ఉత్పత్తిని ప్రారంభించినది.
సి. ఈ సంస్థ రంగుల కాగితాన్ని కూడా ఉత్పత్తి చేస్తుంది.
డి. ఇది కాగజ్‌నగర్ - కోమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉంది.

**10.టి.ఎస్.-ఐపాస్ దేనికి సంబంధించినది?**
1. తెలంగాణ ఐటి రంగాన్ని ప్రోత్సహించడం
2. తెలంగాణలో ప్రజా ఆరోగ్య వ్యవస్థను ప్రోత్సహించడం.
3. తెలంగాణలో పరిశ్రమలు పెట్టడానికి అనుమతులివ్వడం
4. తెలంగాణ సెకండరీ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం.

**11.సింగరేణి కాలరీస్ కంపెనీ యొక్క పూర్వనామమును గుర్తించండి.**
1. దక్కన్ హైదరాబాద్ కంపెనీ లిమిటెడ్
2. హైదరాబాద్ దక్కన్ కంపెనీ లిమిటెడ్
3. దక్కన్ నిజాం కంపెనీ లిమిటెడ్
4. నిజాం దక్కన్ కంపెనీ లిమిటెడ్

**12. క్రింది వాటిని జతపరుచుము**
1. సిల్వర్ ఫిలిగ్రీ ఎ. కరీంనగర్
2. టాయ్స్ బి. నిర్మల్
3. దర్రీస్ సి. వరంగల్
4. పెంబర్తి లోహక్రాఫ్ట్ డి. జనగాం
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**13. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి భౌగోళిక గుర్తింపు పొందిన కుటీర పరిశ్రమ ఏది?**
1. నిర్మల్ కోయ బొమ్మలు
2. చేర్యాల్ స్క్రోల్ పెయింటింగ్స్
3. పోచంపల్లి ఇక్కత్ చీరలు
4. నారాయణపేట చేనేత చీరలు

**14. వైద్య పరికరాల పార్కును ఎక్కడ స్థాపించారు?**
1. శామీర్ పేట, మేడ్చల్
2. జహీరాబాద్, సంగారెడ్డి
3. మహేశ్వరం, రంగారెడ్డి
4. సుల్తాన్‌పూర్, సంగారెడ్డి

**15. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - తెలంగాణలో నూలు వస్త్ర పరిశ్రమ ఎక్కువగా అభివృద్ధిలో ఉంది.
కారణం (ఆర్) - రాష్ట్రంలో పత్తిపంట అత్యధికంగా పండించడం వలన.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**16.క్రింది వాటిలో సరైన ప్రవచనాలను గుర్తించుము.**
ఎ. హైటెక్ సిటిని హైదరాబాద్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ సిటీగా పిలుస్తారు.
బి. ఇది మాదాపూర్‌లో నిర్మించబడిన టెక్నాలజీ టౌన్‌షిప్
సి. మొదట నిర్మించబడినది సైబర్ టవర్స్ (1998)
డి. హైదరాబాద్ నగరాన్ని దేశ ఐటి రాజధానిగా పిలుస్తారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**జవాబులు :** 1)1, 2)2, 3)3, 4)4, 5)3, 6)2, 7)1, 8)1, 9)4, 10)3, 11)2, 12)1, 13)3, 14)4, 15)1, 16)4,



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారంతరువాయి...)

**ప్రాక్టీస్ బిట్స్ :**

**18. నీతి ఆయోగ్‌కు సంబంధించి కింది వానిలో సరైనది గుర్తించుము**
1. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం, సహకార సమాఖ్య విధానాన్ని మెరుగుపరచడం, నీతి ఆయోగ్ ముఖ్య లక్ష్యం.
2. భారతప్రధానమంత్రి నీతి ఆయోగ్ యొక్క ఎక్స్ అఫిషియో ఛైర్ పర్సన్
3. నీతి ఆయోగ్‌లో 8మంది పూర్తికాల సభ్యులు ఉన్నారు.
4. నీతి ఆయోగ్ అనేది భారత ప్రభుత్వ విధాన థింక్ ట్యాంక్. ఇది ప్రణాళిక సంఘం స్థానంలో వచ్చింది.
జవాబు : డి

**19. 2021-22 మానవ అభివృద్ధి నివేదిక ప్రకారం భారతదేశంలో అత్యధిక మానవాభివృద్ధి ర్యాంకు ఉన్న రాష్ట్రం ఏది?**
ఎ. కర్ణాటక బి. కేరళ
సి. పంజాబ్ డి. గోవా
జవాబు : బి

**20. యుఎన్‌డిపి మద్దతుతో ఆక్స్‌ఫర్డ్ పావర్టీ & హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అభివృద్ధి చేసిన మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ కింది అంశాలలో దేనిని కవర్ చేస్తుంది?**
1. జాతీయ స్థాయిలో బడ్జెట్ లోటు మరియు జిడిపి వృద్ధి రేటు
2. జాతీయస్థాయిలో కొనుగోలు శక్తి సమానత్వం
3. గృహస్థాయిలో విద్య, ఆరోగ్యం, ఆస్తులు మరియు సేవలను కోల్పోవడం.
కింద ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని గుర్తించండి.
ఎ. 1, 2 మరియు 3 బి. 1 మరియు 3 మాత్రమే
సి. 3 మాత్రమే డి. 1 మరియు 2 మాత్రమే
జవాబు : సి

## పంచవర్ష ప్రణాళికలు

**21. మొదటి పంచవర్ష ప్రణాళిక రూపకర్త ఎవరు?**
ఎ. మోక్షగుండం విశ్వేశ్వరయ్య
బి. పి.సి. మహలనోబిస్
సి. గుల్జారీలాల్ నంద
డి. కె.ని. పంత్ జవాబు : ఎ

**22. రెండవ పంచవర్ష ప్రణాళిక ఉపాధ్యక్షులు ఎవరు?**
ఎ. అశోక్ మెహతా బి. డి.ఆర్. గాడ్గిల్
సి. వి.టి. క్రిష్ణమాచారి డి. మహలనోబిస్

**23. మొదటి పంచవర్ష ప్రణాళిక ఉపాధ్యక్షులు ఎవరు?**
ఎ. జవహర్‌లాల్ నెహ్రూ
బి. పి.సి. మహలనోబిస్
సి. గుల్జారీలాల్ నంద డి. అశోక్ మెహతా
జవాబు : సి

**24. మూడవ పంచవర్ష ప్రణాళిక రూపకర్త ఎవరు?**
ఎ. అశోక్ మెహతా & పీతాంబర్ పంత్
బి. అశోక్ రుద్ర & అలెన్ మన్నా
సి. పి.సి. మహలనోబిస్ డి. పి.ఎన్. హస్సర్
జవాబు : ఎ

**25. ఈ క్రింది వానిలో వార్షిక ప్రణాళికల కాలం ఏది?**
ఎ. 1963-66 బి. 1969-72
సి. 1960-63 డి. 1966-69
జవాబు : డి

**26. నాల్గవ పంచవర్ష ప్రణాళిక అధ్యక్షులు ఎవరు?**
ఎ. ఇందిరాగాంధీ బి. మన్మోహన్ సింగ్
సి. లాల్‌బహదూర్‌శాస్త్రి డి. గుల్జారీలాల్ నంద
జవాబు : ఎ

**27. నాల్గవ ప్రణాళికలో నిర్దేశిత వృద్ధి రేటు ఎంత?**
ఎ. 5.3% బి. 5.5%
సి. 5.7% డి. 5.9%
జవాబు : సి

**28. నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలం ఏది?**
ఎ. 1966-71 బి. 1969-74
సి. 1970-75 డి. 1968-1973
జవాబు : బి

**29. నాల్గవ ప్రణాళిక ఉపాధ్యక్షులు ఎవరు?**
ఎ. అశోక్ మెహతా బి. పి.ఎన్. హస్సర్
సి. డి.ఆర్. గాడ్గిల్ డి. ఎన్.డి. తివారీ
జవాబు : సి

**30. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం ఏది?**
ఎ. వ్యవసాయరంగం
బి. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి
సి. మానవ వనరుల అభివృద్ధి
డి. భారీ తరహా పరిశ్రమల అభివృద్ధి
జవాబు : డి

**31. మూడవ పంచవర్ష ప్రణాళిక ఏ నమూనా ఆధారంగా రూపొందించబడినది?**
ఎ. హరడ్ - డోమర్ నమూనా
బి. ఎల్‌పిజి నమూనా
సి. అశోక్ మెహతా నమూనా
డి. మహలనోబిస్ నమూనా
జవాబు : సి

**32. మూడవ పంచవర్ష ప్రణాళికలో సాధించిన వృద్ధి రేటు ఎంత శాతం?**
ఎ. 2.4 బి. 2.6 సి. 2.8 డి. 3.5
జవాబు : సి

**33. ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలం?**
ఎ. 1974-79 బి. 1975-80
సి. 1974-78 డి. 1976-1981
జవాబు : ఎ

**34. ఐదవ పంచవర్ష ప్రణాళిక ఉపాధ్యక్షులు ఎవరు?**
ఎ. యస్.బి. చవాన్
బి. పి.ఎన్. హస్సర్
సి. డి.ఆర్. గాడ్గిల్
డి. సి.ఎమ్. త్రివేది
జవాబు : బి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# ఉపాధి "కూలీల"గోడు పట్టదా..?

-పేరుకే వేసవి ఏర్పాట్లు..
-లెక్కల్లో పక్కా...అమలులో తల తిక్క..
-సౌకర్యాలు కల్పనలో వైఫల్యం



నూజెండ్ల మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు నూజెండ్ల మండలంలో అస్తవ్యస్తంగా సాగుతున్నాయి. వేసవికాలం కావడంతో ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పనలో మండల అధికారులు పెద్దగా పట్టించుకోవడంలేదని ఆరోపణ వినిపిస్తున్నాయి ఉపాధి కూలీలకు 42 డిగ్రీల పైబడిన ఉష్ణోగ్రత ఉన్న కాలంలో కొరవడిగా నీడ కల్పించడంపై ఉపాధి కూలీ అధికారుల పనితీరుపై అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలంలో ఉపాధి కూలీలకు కొన్ని ప్రత్యేక కల్పించవలసి ఉంటుంది. ఉపాధి కూలీలకు నీడతో పాటు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, ప్రధమ చికిత్స బాక్సు, ఉపాధి కూలీలకు అందుబాటులో ఉండడం లేదని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో మండలంలో ఉపాధి హామీ పనులు సక్రమంగా సాగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రోజువారి పనికి 300 రూపాయలు ఉపాధి కూలీలకు వేతనం చెల్లించేలా పని కల్పించవలసి ఉంటుంది. కానీ ఈ పని పూర్తిస్థాయిలో అధికారులు కల్పించడంలో విఫలం చెందారని పలు గ్రామాలో ఉపాధి కూలీల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా 27 గ్రామపంచాయతీలో ఉపాధి కూలీలు పనికి హాజరవుతున్నట్లు తెలుస్తుంది. ఉపాధి హామీ పని ఉదయం ప్రారంభ నుండి సుమారు నాలుగు గంటల పాటు ఈ పనిలో ఉపాధి కూలీలు హాజరు కావాల్సి ఉంటుంది.

తొలిగా ఉదయాన్నే ఫోటో దిగిన ఉపాధి కూలీలు రెండో ఫోటో దిగాల్సి ఉంటుంది. దీంతోపాటు ఉపాధి కూలీలు ఈ రెండో ఫోటో సంగతి దేవుడెరుగు రీతిలో కొందరు ఉపాధి కూలీలు ఈ ఎండను చూసి భయపడి ఉపాధి కూలి పనుల్లో పాల్గొని మధ్యలోనే కూలీలు పారిపోతున్నట్లుతెలిసింది. ఉపాధి హామీ పనులు సమర్థవంతంగా జరిగేలా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

## వైకాపా నేతల గుప్పిట్లోనే ఇసుక రీచ్‌లు

### - జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ -



పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్‌న్యూస్: ఇసుక రీచ్ లలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలని, అనుమతి లేని ఇసుక రీచ్లను నిలుపదల చేసి ఎన్జీటీ ఆదేశాలను అమలు చేయాలని సుప్రింకోర్టు ఆదేశాలు జారీ చేసినా జిల్లాలో ఇసుక రీచ్లు ఇంకా వైకాపా నేతల గుప్పిట్లోనే ఉన్నాయని యధేశ్చగా ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నా అధికారులు అడ్డుకోలేక పోతున్నారని తెదేపా జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ధ్వజమెత్తారు. సుప్రింకోర్టు ఆదేశాల ప్రకారం అనుమతిలేని ఇసుక రీచ్లను నిలుపదల చేయాల్సి ఉన్నా పెదకూరపాడు నియోజవర్గంలో కొన్ని ఇసుక రీచ్లో అర్ధరాత్రులు ఆక్రమంగా వైకాపా నేతల ఆద్వర్యంలో ఇసుక తరలిస్తున్నారు. వైకుంఠపుర ంలో ఉన్న నిల్వ యార్డులోని ఇసుక రాత్రికి రాత్రే మాయమవుతుంది. ఇంత బాహాటంగా జరుగుతున్నా అధికారులు ఇసుక మాఫియాను అడ్డుకోక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది వైకాపా ప్రభత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇసుక రీచ్లో నిబంధనలకు వ్యతిరేకంగా తవ్వకాలు చేస్తూ రూ.వందల కోట్లు అక్రమ సంపాదన ఆర్జించారు. వారికి అధికారులు కూడా అంటకాగి ఇసుక అక్రమ రవాణాకు సహకరించారు.

ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత కూడా వారి అక్రమార్జన కొనసాగింది ఇప్పుడు సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నా ఆగడం లేదు జనం కళ్లుగప్పి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నవారిపై అధికారులు కఠినచర్యలు తీసుకోకపోతే తెదేపా తరుపున ఉద్యమానికి సిద్దంగా ఉన్నామని కొమ్మాలపాటి హెచ్చరించారు.


## కౌంటింగ్ రోజైనా భద్రతకు ఎన్నికల సంఘం భరోసా ఇవ్వాలి:జీవీ

వినుకొండ మేజర్ న్యూస్:-ఎన్నికల రోజు,అనంతరం జరిగిన హింసాత్మక ఘటనల పథ్యంలో కౌంటింగ్ రోజైనా భద్రతకు ఎన్నికల సంఘం,పోలీస్ వ్యవస్థ భరోసా ఇవ్వాలని కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు డిమాండ్ చేశారు.మరీ ముఖ్యంగా పల్నాడు జిల్లా సహా సమస్యాత్మక ప్రాంతాల్లో ఈసీ ఇప్పటి నుంచే చర్యలు తీసుకోకపోతే అధికార వైసీపీ రౌడీ మూకలు చెలరేగి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విధుల నుంచి తప్పించమని కోరుతున్న రిటర్నింగ్ అధికారు విజ్ఞప్తులు, వేడుకోలులే అందుకు నిదర్శనం అన్నారాయన.ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎన్నికల సంఘానికి జీవి పలు విజ్ఞప్తులు చేశారు.అధికార వైసీపీ అరాచకాలకు తీవ్ర భయాందోళనల్లో ఉన్నారడానికి తాడిపత్రి రిటర్నింగ్ అధికారి సెలవుపై వెళ్లడం కంటే ఉదాహరణ ఏం కావాల న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 మందికి పైగా ఆర్వోలు అదే గోడు వెళ్లబోసుకుంటున్నారంటే వైసీపీ వారిని ఏ స్థాయి లో భయపెడుతుందో బెదిరిస్తుందో, ఒత్తిళ్లు తీసుకుని వస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు. అనేక జిల్లాల కలెక్టర్లకు ఇదే విషయంలో రిటర్నింగ్ అధికారుల నుంచి వస్తోన్న వినతుల పరంపరను ఈసీ పరిశీలించినా సమస్య తీవ్రత అర్థమవుతుందన్నారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేయడంలో అత్యంత కీలకమైన



రిటర్నింగ్ అధికారులకే ఈ దుస్థితి ఉంటే ఇక ఎన్నికల సంఘం,పోలీసులు ఏంచేస్తున్నారనుకోవాలని ప్రశ్నించారు. వైసీపీ నేతలు ఈ స్థాయిలో బూతులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని వెలుగు చూసినా ఇంకా చర్యల విషయంలో ఎందుకు ఉపేక్షిస్తున్నారని ఆయన నిలదీశారు. ఇప్పటికైనా పోయిన ఎన్నికల సంఘం పరువు తిరిగి రావాలన్నా, పోలీసులు వైసీపీ సైనికుల్లా కాక ప్రజా సేవకులుగా పనిచేస్తారని నమ్మకం కలగాలన్నా కౌంటింగ్ రోజు ఒక్క చిన్న అవాంఛనీయ ఘటనకు కూడా ఆస్కారం లేకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## జంగాలపల్లిలో వివి ఫ్యాడ్ ఏలా విరిగింది?





నూజండ్ల మేజర్‌న్యూస్: మండలంలోని జంగాల పల్లిలో మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ కేంద్రంలో వివి ప్యాడ్ విరిగి సూమారు రెండు గంటల పాటు అధికారులు పోలింగ్ అపివేసారు. దానికి సంబంధించిన సీసీ ఫుటేజ్ ల కొరకు స్థానిక అధికారులు శుక్రవారం ఉన్నతాధి కారులకులేఖ రాశారు.పోలింగ్ కేంద్రంలోని వివి ప్యాడ్ ఏలా విరిగింది. ఏజెంట్లు నెట్టుకుని వివి ప్యాడ్ పై పడగా వివి ప్యాడ్ విరిగినట్లు అప్పటి సమాచారంకాగా నిజ నిర్ధారణకు సీసీ పుటేజుల కొరకు ఉన్నతాధికారులకు లేఖ రాసినట్లు వారు తెలియజేశారు.

వివి ప్యాడ్ ఇరిగి రెండు గంటలపాటు పోలింగ్ నిలిచిపోయి ఉత్కంఠకు దారి తీసిందన్నారు. ఈసంఘటన కు సంబంధిం చిన వెబ్ కాస్టింగ్ ఫుటేజ్ ఇవ్వాలని అది వస్తేనే నిందితులకు శిక్ష పడుతుందని వారు అన్నారు.

## కొత్తలూరు గ్రామాన్ని జల్లెడ పట్టిన పోలీసులు



శావల్యాపురం మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన అల్లర్లకు పోలీసులు చెక్ పెడుతూ, గ్రామాల్లో ఏర్పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. శావల్యాపురం పోలీసులు మండలంలోని కొత్తలూరు గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటిని జల్లెడ పట్టి గ్రామంలో మారణాయుధాలు, నాటు బాంబులు ఏమైనా ఉన్నాయేమో అని సోదాలు నిర్వహించారు. అయితే గ్రామంలో ఎక్కడకూడా ఎటువంటి మారణాయుధాలు దొరకలేదని పోలీసులు తెలిపారు.అనంతరం గ్రామంలోని ఎటువంటి పేపర్ లేని తొమ్మిది బైకులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎటువంటి అల్లర్లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని,ముఖ్యంగా యువత ఇటువంటి రాజకీయ అల్లర్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు.ఓటు వినియోగించుకోవడం పౌరుడి ప్రాథమిక హక్కు అయితే రాజకీయ అల్లర్లకు దూరంగా ఉండటం నైతిక హక్కుగా ప్రతిఒక్కరు భావించాలి అని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.